నవరత్నాలు-ద్వైవార్షిక నగదుతో లబ్ధిదారుల్లో ఆనందం

- సీఎం ఘనత ఇది.. కలెక్టర్ ఎం.గౌతమి

సీఎం వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి నగదు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రమీల, డిసిసిబి చైర్ పర్సన్ లిఖిత, డీఆర్డీఏ పిడి నరసింహారెడ్డి, డీటీసీ వీర్రాజు, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, చేనేత జౌళి శాఖ ఏడీ అప్పాజి, లబ్ధిదారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని 3,159 మంది లబ్ధిదారులకు 4,89,84,106 రూపాయల అందించారన్నారు. సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

కార్మికులను మోసం చేసే ప్రభుత్వాలకు పుట్టగతులుండవు

అంగన్వాడీ వర్కర్లకు సీపీఐ సంపూర్ణ మద్దతు

జగన్ ఇడుపులపాయకే పరిమితం అవుతారు..

సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర–అనంతపురం అర్బన్: అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, మున్సిపల్ కార్మికులను మోసం చేసిన ప్రభుత్వంపై సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మండిపడ్డారు. శుక్రవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీలకు రూ.వెయ్యి అదనంగా ఇస్తామని, మాటతప్పిన జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తూ 25వ రోజు ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే పోలీసులు అడ్డు కోవడం దారుణం అన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బాధితులు రోడ్లపైకి వచ్చారని, నేడు గవర్నర్ వస్తున్నారు కాబట్టి ఇనుప కంచెలతో ఇది అడుగులు ఎత్తు బారికేడ్లను ఏర్పాటు చేశారని, వారందరినీ బయటకు రాకుండాఈ ప్రభుత్వం నిర్బంధంలో ఉంచడం ఏమిటని మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ ఏర్పాటుచేసిన ఇనుప గేట్లను రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇనుప గేట్లను తొలగించారు... కెసిఆర్ ఇంటికి పోయాడు... జగన్మోహన్‌రెడ్డి కూడా ఇడుపుల పాయకు పోయే ప్రమాదముందని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. 1970 అక్టోబర్ రెండో తేదీ మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా అంగన్వాడీలకు వ్యవస్థ వచ్చింది.. దశాబ్దాల తర బడి పనులు చేసుకుంటుంటే వేతనాలు ఇవ్వకుండా కార్మికులను గుర్తించకుండా న్యాయమైన డిమాండ్లను అడుగుతుంటే వాటిని చిత్తశుద్ధితో ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్షంగా ఆందోళనలో పాల్గొంటామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులకు సంబంధించి ఇదివరకు 7 కార్పొరేషన్లు వాళ్ళు మాత్రమే సమ్మెకు వెళ్లారు. ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌లు సమ్మెలోకి వచ్చిన తర్వాత 17 కార్పొరేషన్లు 70 మున్సిపాలిటీలు 20 పంచాయతీల్లో ఉన్న వారందరూ సమ్మెకు వచ్చారు... కరోనా కాలమిది. జనం ఎక్కడి చెత్త అక్క డే వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, శ్రీరాములు, సంతోష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి, సీపీఐ నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా, రైతు సంఘం నాయకులు నీళ్ల పాల రామకృష్ణ,మధు యాదవ్ పాల్గొన్నారు.

బైజూస్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

విశాలాంధ్ర–అనంతపురం అర్బన్: విద్యార్థులను మోసగిస్తున్న బైజూస్ సంస్థపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. దివాలా తీసిన బైజూస్ సంస్థతో జగన్మోహన్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నాడని, ఆ సంస్థపై మనీ లాండరింగ్ కేసు ఉందన్నారు. ట్యూషన్ పేరిట 8వ తరగతి చదివే విద్యార్థులకు ట్యాబులు ఇచ్చి మోసం చేశారని, తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు.

రూ.7 లక్షల పరిహారం పంపిణీ..

రైతు కుటుంబానికి పరిహారం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

విశాలాంధ్ర–ఉరవకొండ: కొనకొండ్ల గ్రామానికి చెందిన కట్లగేరి నాగప్ప అనే రైతు గతేడాది ఏప్రిల్ 23వ తేదీన అప్పులు బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 7 లక్షల రూపాయల పరిహారం చెక్కును శుక్రవారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇంది రమ్మ, లాలప్ప, మాజీ ఎంపీపీ రామచంద్ర, ముద్దయ్య, చుక్కరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలానికి నెలాఖరులోగా కృష్ణా, తుంగభద్ర జలాలు

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర–ఆత్మకూరు: ఆత్మకూరు మండలానికి ఈ నెలాఖరులోగా కృష్ణా, తుంగభద్ర జలాలు తెస్తామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముట్టాల, ఆత్మకూరు, పి.యాలేరు, పంపనూరు, తలుపూరు, మదిగుబ్బ, సనప గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా పంపనూరులో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల పరిధిలోని గ్రామాలు, కాలనీలకు తాగునీరు ఇచ్చేందుకు రూ.95 కోట్లతో చేపట్టే పైపులైను పనులు ప్రారంభమయ్యాయన్నారు. మాతాత తోపుదుర్తి రామచంద్రారెడ్డిని బాగా చూసుకున్న ఆత్మ కూరు మండలంలో గౌరవం నిలబెట్టేందుకు తాపత్రయ పడుతున్నామన్నారు. వైఎస్ జగన్‌కు ఇంటిపెద్దగా బాధ్యత ఉంటే, చంద్రబాబు, పరిటాల సునీత, తెలుగుదేశం పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. రోడ్ల కాంట్రాక్టు తీసుకున్న పరిటాల కుటుంబం నేటికీ వేయకపోవడం నిర్లక్ష్యానికి ప్రతీక అన్నారు. జనాలు ఓట్లు వేసివేసి పరిటాల కుటుంబానికి 20 ఎకరాల నుంచి ఈరోజు 2 వేల ఎకరాలకు చేరుకుందన్నారు. రాప్తాడు నియోజకవర్గాన్ని పరిటాల కుటుంబం టిష్యూ పేపర్‌లా వాడుకుంటున్నదని ఆరోపించారు. టీడీపీ హయాంలో దుర్మార్గాలు, హత్యలు, దౌర్జన్యాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమలత వైస్ ఎంపీపీలు కన్వీనర్ లక్ష్మీనరసిం హులు యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, పూర్వ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పార్వతమ్మ మాజీ జెడ్పిటిసి బందూక మధు పాల్గొన్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

విశాలాంధ్ర–రాయదుర్గం. రూరల్: రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వహించడంతోనే రాయదుర్గం ఏరియాలో కోతి గుట్టలో నీటి సమస్య తీవ్రతరం అయ్యిందంటూ మహిళలు శుక్రవారం ఆందోళన చేపట్టారు. 15 రోజులుగా తాగునీరు లేక అల్లాడిపోతున్నామని, పలుమార్లు కమిషనర్ దృష్టికి తెచ్చినా పట్టించుకోకుండా నిర్లక్ష్యపు ధోరణి అవలంబిస్తున్నాడని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం ప్రధాన రహదారిపై బైఠాయించి కమిషనర్‌కు వ్యతిరేకంగా కమిషనర్ పనితీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ రోడ్డుపై బైఠాయించిన మహిళలతో సమస్యను కార్యాలయంలో తెలియజేయాలని, రోడ్డుపై బైఠాయించడం సరికాదన్నారు. అనంతరం పురపాలక కార్యాలయాన్ని ముట్టడించారు. సమస్యను పరిష్కరించేంత వరకు కదిలేది లేదని భీష్మించారు. కార్యాలయంలోనికి సిబ్బందిని వెళ్లకుండా అడ్డుకున్నారు. కార్యాలయంలోనికి చొరబడి కమిషనర్ దివాకర్ రెడ్డిని నిలదీశారు. వేగిరం తగు చర్యలు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

చెడు వ్యసనాలపై కళాజాత ..

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ప్రజల్లో చెడు వ్యసనాలు, సామాజిక అంశాలపై జిల్లాలో పోలీసు శాఖ, ఆర్డీటి (రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు)ల సంయుక్త కృషితో శుక్రవారం కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్,ఆర్డీటీ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ సంకల్పంతో అవగాహన కల్పిస్తున్నారు. బాల్య వివాహాలు చేసి వారి బతుకుల్ని దుర్భరం చేయొద్దని.. రోడ్డు ప్రమాదాలు- వాటి పర్య వ్యసనాలు, మత్తు పదార్థాల జోలికెళితే జీవితాలు ఎలా నాశనమవుతాయో ప్రజలకు నాటిక ద్వారా వివరించారు. ఎన్టీఆర్ కాలనీలో గురువారం రాత్రి, ఇతర ప్రాంతాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమాల్లో డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథ చౌదరి, ఆర్డీటీ బుక్కరాయ సముద్రం ఆర్డీ లక్ష్మణరావు, ఏటిఎల్ వనిత పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి...

విశాలాంధ్ర– పుట్లూరు: కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, టెంటు మెడికల్ కిట్టు పనిముట్లు అందజేసి బిల్లులు వారంలోపు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టం ద్వారా సుమారుగా 1.25 లక్షల మంది ఉపాధి హామీ పనులను చేసుకుంటూ జీవనం గడుపుతున్నారని, అయితే కొత్త కొత్త నిబంధనలు తీసుకొచ్చి చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా నెలలు తరబడి నిర్లక్ష్యం చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఐదు ఆరు వారాలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, పనుల దగ్గర నీడ నీళ్ళు మెడికల్ కిట్టు పనిముట్లు అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో పెద్దయ్య,భాస్కర్ రెడ్డి, వెంకట చౌదరి,నాగలింగారెడ్డి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో నెం.1

విశాలాంధ్ర–ఉరవకొండ: సామాజిక బాధ్యతతో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం సుపరిపాలన సాగిస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి దేశంలోనే నెంబర్1 గా నిలిచారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండల కార్యాలయం ఆవరణలో శుక్రవారం పింఛన్ పెంపు వారోత్సవాలు నిర్వహిం చారు. గతంలో పెన్షన్ మంజూరు కావాలంటే ఎన్నో కష్టాలు ఉండేవని, జగనన్న ప్రభుత్వం వచ్చాక పారదర్శకంగా ఇంటి తలుపుతట్టి వలంటీర్లు పెన్షన్ అందిస్తున్నారన్నారు. నాడు డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు రుణమాఫీ పేరుతో చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.25 వేల కోట్లు జగన్ తీర్చాడని వెల్లడించారు.

ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర–రాప్తాడు: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దండు రామాంజనేయులు అన్నారు. రాప్తాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి చదువుతున్న 85 మంది విద్యార్థులకు శుక్రవారం పరీక్షలు రాసేందుకు అట్టలు, పెన్నులను పంపిణీ చేశారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను వమ్ము చేయకుండా ఉన్నత విద్యలో రాణించేందుకు బాటలు వేసుకోవాలన్నారు. ఇంచార్జి హెచ్ఎం సాంబశివుడు మాట్లాడుతూ రామాంజనేయులు తన పుట్టినరోజును పురస్కరించుకుని అందించిన కానుక విద్యార్థుల్లో ఆనందం నింపిందని పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

మున్సిపల్ కార్మికుల బిక్షాటన

విశాలాంధ్ర–రాయదుర్గం రూరల్: మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. శుక్రవారం పట్టణంలో బిక్షాటన చేపట్టి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు ఈ పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు. బిక్షటన సందర్భంగా మున్సిపల్ కార్మికులకు పట్టణ ప్రజలు రూ.1,3,125 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. కార్మికులు కొనసాగిస్తున్న సమ్మె ఖర్చుల నిమిత్తం ఉపయోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు రాము, తిప్పేస్వామి, పూలకుంట వెంకటేశులు, మల్లేష్, కుమార్, బసవరాజు, ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు తిప్పేరుద్ర, నరసింహులు, మైలారప్ప, ఓబన్న, గోపాల్, పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర–అనంతపురం అర్బన్ : చాలీచాలని వేతనాలతో మున్సిపల్ కార్మికుల కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ ఎండగట్టారు. శుక్రవారం అనంతపురంలో భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మికులు కోరుతోంది గొంతెమ్మ కోర్కెలు కాదని.. ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీలు మాత్రమే అని గుర్తు చేశారు. సజ్జల ఇతర మంత్రులు ఎన్ని లక్షల వేతనం తీసుకుంటున్నారో తెలపాలన్నారు. ప్రజాప్రతినిధులు,అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో చూపని కార్మికులతో అధిక పనిచేపించడానికి ఉత్సాహంగా ఉన్నారన్నారు, ప్రజాప్రతినిధుల ఇళ్ళ ముందు చెత్త వేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,నాయకులు వేణు, నాగరాజు, నాగేంద్రబాబు, శివకృష్ణ, తిరుమలయ్య, రఫీ, ఎర్రప్ప, దేవమ్మ, కాంతమ్మ, శంకర్, అసేన్ పాల్గొన్నారు.

సీపీఐ సంఘీభావం

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె కొనసాగించారు. సీపీఐ సంఘీభావం తెలిపింది. ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు 11 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని, కనీసం చర్చలకు కూడా పిలవకపోవడం చాలా బాధాకరం అన్నారు. పట్టణంలో వైసీపీ నాయకులు పోలీసుల సహకారంతో ప్రైవేట్ వ్యక్తుల చేత చెత్త సేకరణ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య మున్సిపల్ కార్మికులు రామాంజనేయులు, గోపాల్, యాసీన్ వన్నూరప్ప పాల్గొన్నారు.

పండుగలా వైఎస్ఆర్ పింఛన్ కానుక

విశాలాంధ్ర–పామిడి : పట్టణ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్ పింఛన్ కానుక కార్యక్రమం పండుగలా కొనసాగించారు. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ పెరిగిన రూ.3 వేల పింఛన్ నగదు అందుకుని అవ్వాతాతల మోముల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. సంక్షేమ ప్రదాత సీఎం జగనన్నకు జనం నీరాజనాలు పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, ఈఓఆర్డీ శశికళ, ఎంపీపీ మురళీమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ మజ్జిగ రాశేఖర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

యర్రగుంటలో కుష్టు వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర–కణేకల్లు: మండలంలోని యర్రగుంట గ్రామంలో స్పర్శ కుష్టువ్యాధిపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు. డాక్టర్ల బృందం వివిధ జబ్బులు, నివారణ గురించి, ప్రజలకు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ వన్నూరమ్మ చేతుల మీదుగా తెల్లమచ్చలు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు హనుమంతు, డాక్టర్లు డీపీఎం నీలకంఠ, ఎంపిహెచ్ఈఓ తిరుపాల్ నాయక్, సిహెచ్ఓ కీర్తి, ఎంపిహెచ్ఓలు మురళీకృష్ణ, రమాదేవి, వన్నూరక్క, ఆశావర్కర్లు వరలక్ష్మి లాలెమ్మ, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బైజూస్‌తో ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి..

ఏఐఎస్ఎఫ్ నేతల డిమాండ్

ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు

విశాలాంధ్ర–రాయదుర్గం అర్బన్: దివాళా తీసిన బైజూస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి.ఆంజినేయులు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని వినాయక సర్కిల్లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి నాయకుల పైన అక్రమ కేసులు పెట్టడం చాలా దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు మూడేళ్లుగా ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నదని, ట్యాబ్‌లను పంపిణీ చేయడానికి రూ.3500 కోట్ల బైజూస్ సంస్థకి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నదన్నారు. విద్యార్థులకు తరగతులు అర్థం కానప్పుడు డౌట్స్ క్లారిఫై చేసుకోవడానికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సబ్జెక్ట్‌నీ అర్థం చేసుకోవడానికి బైజూస్ ట్యూషన్ పాయింట్స్‌ని బైజు సంస్థ ఏర్పాటు చేసిందని, ప్రతి విద్యార్థి దగ్గర నుండి రూ.15వేల కట్టించుకొని అడ్మిషన్ చేసుకున్నారన్నారు. ఎవరైనా ఒక నెల తర్వాత తరగతులు వద్దనుకుంటే వాళ్ల ఫీజులు మొత్తం వాపసు చేస్తామని బైజూస్ ప్రతినిధులు తల్లిదండ్రులకు చెబుతున్నారని, ఎవరైనా తల్లిదండ్రులు ఒకేసారి రూ.60 వేల ఫీజులు చెల్లించలేనప్పుడు బజాజ్ ఫైనాన్స్ ద్వారా ఇఎంఐ రూపంలో ప్రతినెల రూ.5,000 నుండి రూ.6 వేల వరకు సౌకర్యం కల్పిం చిందన్నారు. బైజుస్ అనేది దేశంలో దివాలా తీసిన సంస్థ అని, ఇప్పటికే బైజూస్ మీద మనీ లాండరింగ్ కేసులు కూడా నమోదు అయి ఉన్నాయన్నారు. విద్యార్థు లకు నష్టం కలిగిస్తున్న బైజుస్ సంస్థను రద్దు చేయాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, మంజు, నవీన్, సింహాద్రి, పవన్, యోగేంద్ర, అభిషేక్, రాజు, మనీ, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

వజ్రకరూరు మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా శ్రీకాంత్ వర్మ..

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా పందికుంట గ్రామానికి చెందిన శ్రీకాంత్ వర్మను నియమించారు. కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అనంతపురంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. నూతనంగా ఎన్నికైన శ్రీకాంత్‌వర్మ విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి జిల్లా కాంగ్రెస్ కమిటీకి సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అందరినీ సమన్వయం చేసుకొని ముందుకెళ్లి అధికారంలోకి తేవడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి చిరంజీవి సస్పెన్షన్

విశాలాంధ్ర–ఉరవకొండ: ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శిగా పనిచేస్తున్న చిరంజీవిని సంఘం నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు శుక్రవారం ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ ఇకపై ఏఐఎస్ఎఫ్ సంఘానికి చిరంజీవికి ఎటువంటి సంబంధం లేదన్నారు. త్వరలో ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ప్రకటిస్తామని పేర్కొన్నారు. చిరంజీవిపైన జిల్లా కమిటీకి అవినీతి ఆరోపణలు రావడం వలన ఆయన్ను సస్పెండ్ చేశారని తెలిపారు. విద్యాసంస్థల యాజమాన్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ గమనించాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోండి

డీఎంహెచ్ఓ డా.ఈ.బి .దేవి

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: తరిమెల ప్రాథమిక ఆరోగ్య. కేంద్రం పరిధిలో ఆకులేడు గ్రామంలో జరిగిన "జగనన్న ఆరోగ్య సురక్ష. "రెండో విడత కార్యక్రమాన్ని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.ఈ.బి.దేవి సందర్శించి వైద్య సిబ్బందికి తగుసూచనలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ శుక్రవారం 15 పీహెచ్‌సీల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతోందన్నారు. అలాగే భవిషత్‌లో జరగబోవు హెల్త్ క్యాంపులను ఆయా ప్రాంత ప్రజలు ఉపయోగించు కోవాలని కోరారు. ముఖ్యంగా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారు జగనన్న ఆరోగ్య శిబిరాలను సందర్శించి వైద్య సేవలు పొందాలని, అవసరమైన వారికి వైద్యులు రెఫర్ చేస్తారని, వారికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వరకు ఖర్చు ఉచితంగా చికిత్స ప్రభుత్వం అందిస్తుందని పేర్కొ న్నారు. ప్రతి వైద్య ఉద్యోగి చిత్తశుద్ధితో సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డా.పాల్ రవి కుమార్, డెమో ఉమాపతి, డిప్యూటీ డెమో త్యాగ రాజ్, డాక్టర్స్. పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

బాబుతోనే భవిష్యత్తు.. జేసీ అస్మిత్ రెడ్డి

విశాలాంధ్ర–యాడికి: బాబుతో భవిష్యత్తు గ్యారంటీ అని జేసీ అస్మిత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో తాడిపత్రి టీడీపీ ఇంచార్జి జేసీ అస్మిత్ రెడ్డి, యాడికి మండల నాయకులతో కలిసి శుక్రవారం భవిష్యత్తుకు భరోసా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టోలోని ఆరు పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాలనీలో నీటి సమస్యను కాలనీవాసులు తెలియజేయగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చావ్వా గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, చరణ్, రవికుమార్ రెడ్డి, దడియాల ఆది, మాదాల అనిల్, రామచంద్రారెడ్డి, తాంత్ర విక్రమ్, మధురాజు, బొట్టు శేఖర్, రాజశేఖర్, కులశేఖర్, రజక శేఖర్, లక్ష్మణ్, విజయ్, భయపురెడ్డి, గోపాల్ నాయుడు, రామానాయుడు, చంద్ర, సుభాన్, ఆదినారాయణ, రామకృష్ణ, నాగేశ్వర్, పెద్దయ్య, దాదాభాష, వెంకటేష్, బాలు, గంగాధర్, శరబారెడ్డి, మోహిరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 6, జనవరి 2024

బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి..

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డా. జె.రాజేంద్రప్రసాద్ ..

విశాలాంధ్ర-పుట్టపర్తి: బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ సభ్యులు డైట్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం బుక్కపట్నం డైట్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలలపై జరుగుతున్న లైంగిక దాడులు, నిరోధక చట్టం బాలల న్యాయచట్టం గురించి క్షుణ్ణంగా వివరించారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉన్నత స్థాయికి ఎదిగే వృత్తిలో ఉన్నందుకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. విద్యకు సంబంధించిన అంశాలలో కాకుండా బాహ్య ప్రపంచం, సైన్స్ అండ్ టెక్నాలజీపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. వీధి బాలలు. భిక్షాటన చేసే పిల్లలను గుర్తించి 1098కి 100కి కాల్ చేయాలన్నారు. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ సమితి కార్యాచరణ తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి లక్ష్మికుమారి, కళాశాల ప్రిన్సిపాల్, సిడబ్ల్యూసి చైర్మన్ రామలక్ష్మి సభ్యురాలు కామేశ్వరి, డీసీ పీఓ మహేష్, బాలల సంరక్షణ సమితి అధికారులు మురళి, నాగలక్ష్మి, మల్లేష్ రెడ్డి, చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌లు ఆవిష్కరణ

నల్లమాడ ఎంపీడీఓ కార్యాలయంలో క్యాలెండర్లు విడుదల చేస్తున్న సీపీఐ మండల కార్యదర్శి వెంకటరమణ, ఎంపీడీఓ

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సీపీఐ మండల కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కొండన్న అధ్యక్షతన విశాలాంధ్ర 2024 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రజలు, అధికారులు, ప్రభుత్వాలకు తెలియజేటియడమే కాకుండా నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్నన పొందుతున్న విశాలాంధ్ర దినపత్రిక యాజమాన్యానికి మండల దిన పత్రికలో పని చేస్తున్న విశాలాంధ్ర విలేకరి గంగులయ్యకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల వైసీపీ మండల కన్వీనర్ కె.సూర్య నారాయణ, అగ్రికల్చర్ ఎఫ్‌పీఓ అధ్యక్షురాలు జయమ్మ, కార్యదర్శి రామప్ప, సీపీఐ నాయకులు గంగాధర్, ఎంపీడీఓ ఏఓ రామచంద్రా రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖరరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

బత్తలపల్లిలో..

విశాలాంధ్ర-బత్తలపల్లి: 2024 సంవత్సరం విశాలాంధ్ర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. వెలుగు ఏపీఎం సుదర్శన్ రాజు కార్యాలయంలో తన సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక ఉన్నది ఉన్నట్టు రాస్తూ ప్రజల మన్నలు పొందిందన్నారు. కార్యక్రమంలో స్థానిక పాత్రికేయుడు నెట్టెం మల్లికార్జున, వెలుగు సీసీలో శంకర్ పాల్గొన్నారు.

ధర్మవరాన్ని సమస్యల నిలయంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి మార్చేశారు..

- టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి పరిటాల శ్రీరామ్, మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గాన్ని సమస్యల నిలయంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మార్చివేశారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్, మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. శుక్రవారం రెండో రోజు పాదయాత్రలో వీరికి వార్డు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఏ కాలనీకి వెళ్లినా ప్రజలు తమ కష్టాలు వెల్లబోసుకున్నారు. ఐదవ వార్డులో, ఒకటవ వార్డు శాంతినగర్ చంద్రబాబు నగర్ శారదనగర్ శివానగర్ తిక్కస్వామి నగర్ సిపిఐ కొట్టారా కేశవ నగర్ 8వ వార్డు, 17వ వార్డు సంజయ్ నగర్, తొమ్మిదవ వార్డ్ వరకు పాదయాత్ర చేస్తూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. అనంతరం పరిటాల శ్రీరామ్ పరిటాల సునీత మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తల మాటలు నమ్మవద్దని టీడీపీ జెండా ధర్మవరంలో తప్పక ఎగురవేస్తామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతానని స్పష్టం చేశారు. ఈ యాత్ర ఐదు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు చేనేత కార్మికులు కూడా తమకు మగ్గాల వల్ల ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని, మరికొందరు నిరుద్యోగ సమస్య, డ్రైనేజీ, రోడ్ల సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. నాలుగున్నర ఏళ్లలో పదుల సంఖ్యలో అర్హత ఉన్నవారి పెన్షన్లు తొలగించడం అన్యాయం అన్నారు. మైనారిటీలకు కార్పొరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు, 50 శాతం సబ్సిడీతో రుణాలు తప్పక కల్పిస్తామని తెలిపారు. తదుపరి మున్సిపల్ ఆఫీస్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. కార్మికుల పట్ల ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. ప్రతి ఒక్క సమస్యను నిర్దిష్టమైన కాలపరిమితిలో పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఐదో వార్డులో 30 మంది వైసీపీ యువకులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్‌కుమార్, కమతం కాటమయ్యతో పాటు నాగూరు హుస్సేన్, పురుషోత్తంరెడ్డి, పనికుమార్, పరిసే సుధాకర్, శీలా మూర్తి, కొత్తపేట ఆది, బోయ రవిచంద్ర, అంబటి సనత్, మారుతి స్వామి, సుబ్బయ్య పాల్గొన్నారు.

అంగన్వాడీలకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: 25 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలుగా తాము న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే స్పందించకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా న్యాయం చేయాలని అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు సరస్వతి, చంద్రకళ పేర్కొన్నారు. నల్ల రిబ్బన్లు కట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మా సమ్మెను ఆనగదొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్న భయపడేది లేదని, ప్రాణ త్యాగానికైనా తాము సిద్ధమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్తెచ్ భాష, పెద్దన్న, పోతక్క, దీన, మాంచాలని దేవి, చింతమ్మ, గోవిందమ్మ, కృష్ణవేణి, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి మున్సిపల్ వర్కర్స్ నిరసన : 11 రోజులుగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు తమ సమ్మెను కొనసాగిస్తున్నారు. శుక్రవారం శిబిరం వద్ద మోకాళ్లపై నిలబడి, మొక్కుతూ, పొర్లు దండాలు చేస్తూ వినూత్నంగా నిరసన తెలియజేసిన ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దారుణమని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్ అన్నారు. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ విధులను నిర్వర్తించారని గుర్తు చేశారు. అలాంటి కార్మికులపైన వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం కక్ష ధోరణి అవలంబించడం తగదన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టు రంగం నాయకులు రఫీ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మేకల బాబు, చెన్నకేశవులు, వెంకటేష్, దుర్గమ్మ, నర్సక్క, నారాయణస్వామి, మారుతి, ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు అద్ర మహేష్, సురేష్, నాగరాజ్, అనిల్, పరమేష్ పాల్గొన్నారు.

పింఛన్ పెంపు పట్ల సంబరాలు..

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రభుత్వం అవ్వా, తాతలకు పెన్షన్ పెంపు పట్ల వార్డుల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారులు సంబరాలు చేసుకున్నారు. 29వ వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వైసీపీ పటణాధ్యక్షులు కోటిరెడ్డి బాల్రెడ్డిల ఆధ్వర్యంలో అవ్వ తాతలకు రూ.3,000 పెంచిన పింఛన్లు పంపిణీ చేశారు. 37వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రమూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కూడా సంబరాలు జరుపుకున్నారు. 39వ వార్డు కౌన్సిలర్ కడప రంగస్వామి ఆధ్వర్యంలో పెన్షన్ పెంపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కోటిరెడ్డి సుజాత, కోటిరెడ్డి బాల్రెడ్డి, చందమూరి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు విజయవంతం చేశారు.

ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ లీగ్ పోటీలు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అండర్-12 సాయిలు బాస్కెట్బాల్ పోటీలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ సెట్టిపి జయ చంద్రారెడ్డి, బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి వాయల్పాడు హిదాయత్తుల్లా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు చదువు క్రీడలు రెండు కళ్ళు లాంటివని, చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. బాస్కెట్‌బాల్ కీడాకారులను గుర్తించి,, ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు ఆర్‌డీటీ ఈగల్ క్లబ్ సహకారంతో నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. పోటీల్లో ధర్మవరం బాల బాలికల జట్లతో పాటు అనంతపురంకి చెందిన ఎస్ఎస్బీఎన్ పాఠశాల బాల బాలికల జట్టు, ఇండోర్ స్టేడియం, బుక్కరాయసముద్రం జట్టు పాల్గొన్నాయి అనంతరం బాలికల విభాగంలో ధర్మవరం బాలికల జట్టు బాలుర విభాగంలో ధర్మవరంజట్టు నిలిచిందన్నారు. రొటేషన్ పద్ధతిలో ఈ లీగ్ పోటీలు తిరిగి అనంతపురం ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోచ్లు సంజయ్,నరేంద్ర పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..

విశాలాంధ్ర-బత్తలపల్లి: బత్తలపల్లిలోని తాడపత్రి రోడ్డులోని పెట్రోల్ బంకు సమీపంలో అనుమానాస్పదస్థితిలో దాసరి ఆనంద్ అలి యాస్ నందా(41) మృతి చెందాడు. శుక్రవారం బత్తలపల్లి ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివారాలు.. తాడుమర్రికి చెందిన దాసరి ఆనంద్ బులోరా గురువారం బులోరా వాహనం టమోటాలు బాడుగకు వెళుతున్నానని భార్య ఓబులమ్మకు చెప్పి వెళ్లాడు. శుక్రవారం ఉదయం బత్తలపల్లిలో పడి ఉండగా స్థానికులు సమాచారమివ్వడంతో పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం కోసం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు భార్య ఓబులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. కుమారుడు కుమార్తె ఉన్నారు.

షర్మిల కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్ శ్రేషుల్లో జోష్ ..

విశాలాంధ్ర గుడిబండ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె కాంగ్రెస్ పార్టీలో చేరడంపై మడకశిర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవం కోసం నాయకులు శ్రమిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ఆర్ కుమార్తె షర్మిల రాక కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ప్రస్తుత ప్రభుత్వం వ్యతిరేకులు ఎటు వెళ్లాలో తెలియని అయోమయం నెలకొన్న సమయంలో షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు కొత్త జోష్ వచ్చినట్లయింది. ఇటు వైకాపా పార్టీలోనూ అటు తెదేపాలోను ఎమ్మెల్యే అభ్యర్థిపై ఉత్కంఠ నిలకొనడం, మాజీ పీసీసీ అధ్యక్షుడు మాజీ మంత్రి ప్రస్తుత సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి కూడా ప్రస్తుతం రాజకీయంగా చురుకైన పాత్ర పోషిస్తుం డడంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరికెర సుధాకర్‌పై భారీ అంచనాలు ఆశలు పెరుగుతున్నాయి. వైయస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత సన్నిహి తుడుగా పేరొందిన రఘువీరారెడ్డి షర్మిల రాకపై హర్షం వ్యక్తం చేస్తూ ట్విట్టర్ ద్వారా ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. అలాగే రాజశేఖర్ రెడ్డికి ముఖ్య అనుచరుడుగా ఉంటూ జగన్మోహన్‌రెడ్డి షర్మిలను వైఎస్ఆర్ కుటుంబం చాలా దగ్గర నుండి చూసిన రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ గత పదేళ్లుగా రాష్ట్ర రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించలేదని చెప్పుకోవాలి. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ నుంచి తెదేపా వైకాపా పార్టీలోకి తరలి వెళ్లిన నాయకులు కార్యకర్తలు అభిమానులు మళ్లీ కాంగ్రెస్ గూటికి రావాలని మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ ఆహ్వాని స్తు న్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ క్రమంలో మడకశిర నియోజకవర్గం లో ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పేస్వామి తీరుపై అసమ్మతి అసంతృప్తి కలిగిన నాయకులు కార్యకర్తలు మళ్లీ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధ మౌతున్నట్లు సమాచారం. ఎలాగైనా వైకాపా, తెదేపాకు కాంగ్రెస్ తరుపున గట్టి పోటీ ఇచ్చి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవడానికి కాంగ్రెస్ శ్రేణులు గట్టిగా కృషి చేస్తున్నారు. ప్రజలు ఎవరికి పట్టం కడుతారో..

బైజూస్‌తో ఒప్పందాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-కదిరి: దివాలా తీసిన బైజుస్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేషం మహేంద్ర ఆధ్వర్యంలో కదిరి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 8తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేయడానికి రూ.3500 కోట్లతో అక్రమంగా బైజుస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. విద్యార్థులకు తరగతులు అర్థంకాక డౌట్స్ క్లారిఫై చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.తల్లిదండ్రులు ఒకేసారి 60,000 ఫీజులు చెల్లించ లేనప్పుడు బజాజ్ ఫైనాన్స్ ద్వారా ఈఎంఐ పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేయడంపై ధ్వజమెత్తారు. 9200 కోట్లు ఇతర దేశాలకి మనీ ల్యాండరింగ్ చేశారని అటువంటి ఆ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి దుద్దుకుంట కిరణ్ కుమార్‌రెడ్డి, హరీష్, దేవేంద్ర, మహేష్, హరి, చిన్న ,మధుసూదన్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య...

విశాలాంధ్ర-చిలుమత్తూరు రూరల్: కోడికొండ పంచాయతీ దలవాయిపల్లి గ్రామానికి చెందిన వెంకటరాజు కుమారుడు నవీన్‌కుమార్ (20) ఆత్మహత్య చేసుకున్నాడు. నవీన్‌కుమార్ హిందూపూర్ సప్తగిరి కాలేజ్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఐదవ సెమిస్టర్ పరీక్షలు కాలేజీకి వెళ్లకుండా ఇంటి వద్దనే చదువుకుంటూ పరీక్షలు రాసొచ్చాడు. పరీక్ష ఫెయిల్ అవుతానని బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో 4వ తేదీ పాత ఇంట్లో రాతిమిద్ద టాప్‌కు ఉన్న ఇనుప రింగుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారడు. తండ్రి వెంకట్ రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిజాలను రాసే పత్రిక విశాలాంధ్ర

విశాలాంధ్ర-బత్తలపల్లి: అవినీతి, అక్రమాలపై వార్తలను నిజాయితీగా ప్రచురించే పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అని సిపిఐ ధర్మవరం నియోజకవర్గం కార్యదర్శి మధు పేర్కొన్నారు. బత్తలపల్లిలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి బండల వెంకటేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాల్యవంతం కుళ్లాయప్ప, రైతు సంఘం కార్యా నిర్వాహక అధ్యక్షుడు కమతం కాటమయ్య పాల్గొని విశాలాంధ్ర 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. క్షేత్రస్థాయిలో జరిగే నిజాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ మండల పొందిన పత్రిక అని కొనియాడారు.

బీసీల ఆత్మగౌరవం నినాదంతో టీడీపీ పుట్టింది..

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత పాత్రికేయులతో మాట్లాడుతూ గురువారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన జయహెా బీసీ కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు బీసీలు అంటే బలహీనులు కాదని బలవంతులని నినదించారని చెప్పారు. బీసీల ద్రోహి జగన్ అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు గతం కన్నా ఎక్కువ సముచిత స్థానం కల్పిస్తామని తెలియజేశారని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 శాతం రిజర్వేషన్లు తగ్గించారని మండిపడ్డారు. బీసీలను ఆర్థికంగాపైకి తీసుకు రావడానికి కృషి చేస్తామని సబ్సిడీతో ఆధునిక పనిముట్లు అందిస్తామని చెప్పారు.

పేదల సంక్షేమ ముఖ్యమంత్రి ధ్యేయం

- పుట్టపర్తి ఎమ్మెల్యే డి.శ్రీధర్ రెడ్డి..

విశాలాంధ్ర-కొత్తచెరువు: పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కొత్త చెరువులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రకవారం నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను ముఖ్యమంత్రి 2 వేల నుండి 3 వేలకు పెంచారన్నారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధుల వారి సమస్యలను గుర్తించి వారికి పింఛన్లను పెంచడమే కాకుండా వారి ఇళ్ల వద్దకే వెళ్లి వాలంటీర్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. చదువుకునే పేద విద్యార్థులకు అమ్మ ఒడి వసతి దీవన ఇలాంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టినందున ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణమాఫీ చేశామన్నారు. ప్రభుత్వంలో గత టిడిపి ప్రభుత్వంలో డ్వాక్రా రుణాలు కూడా రైతుల రుణాలు కూడా సక్రమంగా మాఫీ చేయలేదన్నారు. రైతులు తీసుకున్న బంగారు రుణాలను బ్యాంకులు వేలం వేశారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎన్నో వాగ్దానాలు చేస్తారని, అలాంటి వాటిని నమ్మొద్దు అన్నారు. మీకు ఎవరు మేలు చేసి ఉంటే ఆలోచించి ఓటు వేయాలన్నారు. మండల వ్యాప్తంగా 1500 మందికి ఇంటి పట్టాలను పంపిణీ చేసామన్నారు. ఎవరైనా అర్హులై ఉంటే వారు దరఖాస్తు చేసుకుంటే వారికి కూడాపట్టాలు పంపిణీ చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మున్సిపల కార్మికులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను బహిష్కరించి మూడవ రోజు సమ్మెలో పాల్గొన్నారు. ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కార్మికులను రెగ్యులర్ చేస్తానని, ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో పాదయాత్ర సందర్భంగా తమ పార్టీ అధికారం లోకివచ్చిన ఆరు నెలల్లో రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చాడని, ఆ హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, నాన్ పిహెచ్ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, డ్రైవర్లకు, వర్క్ ఇన్స్పెక్టర్లకు, కంప్యూటర్, బోర్వెల్ ఆపరేటర్లకు వారి పనికి తగ్గ వేతనాలు చెల్లించాలని కోరారు. టీడీప నాయకులు మద్దతు తెలిపారు. టీడీపీ హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

ఆర్‌డీటీ సంస్థ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర-తనకల్లు: కొక్కంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 64 మంది విద్యార్థులకు ఆర్డిటి సంస్థ సౌజన్యంతో శుక్రవారం విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డిటి ఎడ్యుకేషనల్ డైరెక్టర్ మోహన్ మురళి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారు గ్రామీణ ప్రాంత బాలబాలికలు స్కూలుకు రావడానికి నడచి వెళ్లిరావటం, ఆటోలలో వెళ్ళటం, ఇతరుల సహాయంతో ద్విచక్ర వాహనాల లో వెళ్లి ఇబ్బందులు పడకూడదని సైకిళ్లు పంపిణీ చేశామన్నారు. అనంతరం కొక్కంటి హై స్కూల్ ఉపాధ్యాయులు ఆర్‌డీటీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మోహన్ మురళి దుశ్యాలో పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ, ఏరియా టీం లీడర్ సుకన్య, రాంప్రతాప్ రెడ్డి, తిప్పమయ్యా సివో కుసీదా బేగం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

12న చలో ఢిల్లీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్న డిమాండ్‌లతో ఈనెల 12వ తేదీ దేశ రాజధాని ఢిల్లీలో జరుగు పార్లమెంట్ మార్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర విద్యార్థుల పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పిఎస్యు నాయకులు నందకిషోర్, ప్రశాంత్, సతీష్, శ్రీకాంత్ పేర్కొన్నారు. కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడు కుందాం అనే డిమాండ్లతోనే పార్లమెంట్ మార్చు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో దేశవ్యాప్తంగా 50 వేల మంది విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. తొమ్మిదేళ్లలో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను అమ్మేస్తూ ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడం దారుణమని మండిపడ్డారు.

28న మూర్ఛ వ్యాధి చికిత్సా శిబిరం..

విశాలాంధ్ర-పెనుకొండ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించనున్న మూర్ఛ వ్యాధి చికిత్సా శిబిరానికి సంబధించిన పోస్టర్‌ను డాక్టర్ రోహిల్ కుమార్, డిస్టిక్ హస్పిటల్స్ సూపరింటెండెంట్ పెనుకొండ పట్టణంలోని వారి అసుపత్రిలో విడుదల చేశారు. జన విజ్ఞాన వేదిక కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెనుకొండలోని ఘనగిరి పాఠశాలలో మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమం ప్రతి నెలా నాలుగవ ఆదివారం ఉంటుందని, దీన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు హరి-9491355200, నబి-7680824364, ఇమ్రాన్-9398913631ల ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేణు, జిల్లా కార్యదర్శి హరి, జోన్ అధ్యక్షుడు నబీ, జోన్ ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ బాష, రమేష్ పాల్గొన్నారు.

సేవా గుణం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ఒక్కరూ సేవాగుదమును అలవర్చుకోవాలని శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ నజీర్, ఆసుపత్రి వైద్య సిబ్బంది, నర్సుల చేతులు మీదుగా 360 మందికి భోజనపు ప్యాకెట్లను, గర్భిణులకు మిఠాయిలు పంపిణీ చేశారు. సత్య సాయి సేవా సమితి కన్వీనర్లు మాట్లాడుతూ దాతలు కీర్తి శేషులు నారా లక్ష్మీ దేవమ్మ, ఎలకల పెద్దక్కల సహకారం ఇచ్చారన్నారు. డాక్టర్ నజీర్ సేవ సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: గర్భిణులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వవహరించాలని మానవతా సేవా సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు జింకా చిన్నప్ప తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శివానగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్ గౌతమి, ఆసుపత్రి సిబ్బందితో సమన్వయంతో నిర్వహించారు. గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే సుఖ ప్రసవం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి చిన్నప్ప, సభ్యులు మనోహర్ గుప్తా, చంద్రశేఖర్, సహకారదర్శి మంజునాథ్ పాల్గొన్నారు.

షర్మిల చేరికతో కాంగ్రెస్‌కు బలం

విశాలాంధ్ర-ధర్మవరం: వైఎస్ షర్మిలతో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మరింత బలపడుతుందని ధర్మవరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ రంగన అశ్వర్థనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో పూర్వ వైభవం వస్తుం దని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే కర్ణాటక, తెలం గాణ రాష్ట్రాలలో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను అత్యధిక మెజారిటీ తో గెలిపించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుందని తెలిపారు. షర్మిలకు ఏ బాధ్యతలు అప్పగించినా వారి అడుగుజాడల్లో నడిచి.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో చేనేత పరిశ్రమల భద్రతకు, కార్మికుల శ్రేయస్సుకు తాను నిరంతరం అండగా ఉంటూ సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా విషయంలో తన వంతుగా పోరాటం చేసి అండగా ఉంటానని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 06, జనవరి 2024

ఎమ్మెల్యే తిప్పేస్వామికే వైసీపీ టికెట్ కేటాయించాలి

విశాలాంధ్ర-రొళ్ల: మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా మరో మారు డాక్టర్ ఎం.తిప్పేస్వామికే లేదా తనయుడు డాక్టర్ దినేష్ కు అవకాశం కల్పించాలని వైకాపా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని స్థానిక లక్ష్మీ నరసింహస్వామి ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు నుంచి డాక్టర్ తిప్పేస్వామి మడకశిర ప్రాంతానికి ఎనలేని సేవ చేశారన్నారు. 2014నుంచి పార్టీ కోసం పనిచేసిన పార్టీని బలపరిచి 2019లో దాదాపు 55మంది సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు అందరూ గెలుపుకు అవకాశం కల్పించాలన్నారు. తిప్పేస్వామిని ఎమ్మెల్యే అభ్యర్థిగా కేటాయిస్తే ఎంపీటీసీలు, సర్పంచులు అందరూ కలిసికట్టుగా పనిచేసి మంచి మెజారిటీతో గెలిపిస్తామన్నారు. కొంతమంది టిడిపితో ఒప్పందం కుదుర్చుకొని వాళ్ల స్వార్థ ప్రయోజనం కోసం తిప్పేస్వామికి టికెట్ వద్దని కొంతమంది చేస్తున్న ఆరోపణలు అర్థరహితమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాళ్ల మాటలు నమ్మి వేరే వాళ్లకు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయిస్తే ఓడిపోవడం ఖాయం అన్నారు. నియోజకవర్గంలో ఇసుక మాఫియా మద్యం మాఫియా, బెల్ట్ షాపులను తొలగించడం, మట్కా వాళ్లకు అవకాశం ఇవ్వలేదని, భూ కబ్జాలకు చోటు ఇవ్వలేదని కారణంతో ఇలాంటివి కొంతమందికి నచ్చక ఎమ్మెల్యే తిప్పేస్వామి పై ఆరోపణ చేస్తున్నారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పార్టీ నాయకులు చేస్తున్న దందాలు క్వారీలు నిలబెట్టి మన ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా 120 కోట్లు పన్ను విధించిన ఘనత ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. వాళ్లకు అండగా వైఎస్ఆర్సిపి నాయకులు నిలిచారని వాళ్లకు అనుమతి ఇవ్వనందుకు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి టికెట్ రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దయచేసి దీనిని పరిశీలించి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ తిప్పేస్వామి కి కానీ లేదా వాళ్ల వారసుడు దినేష్ కు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అలుపనపల్లి శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంజి, సోషల్ మీడియా కన్వీనర్ మహంతేష్, వైకాపా నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పొర్లు దండాలతో నిరసన చేపట్టిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర-కదిరి: మున్సిపల్ కార్మికులు పొర్లు దండాలతో నిరసన చేపట్టారు. సమ్మె నేటితో 11 రోజులకు చేరుకోగా అనంతరం మున్సిపల్ కార్మికులు మాట్లా డుతూ పదకొండు రోజుల నుండి సమ్మెలో ఉంటే కార్మిక సమస్యలు పరిష్కరించక పోవడమే కాకుండా పోటీ కార్మికులతో పని చేయించడం అన్యాయమన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్లకురూ 18,500 ఇవ్వాలని అప్కాస్ విధానాన్ని రద్దుచేసి మున్సిపాలిటీ ద్వారా జీతాలు చెల్లించాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క అలవెన్స్ ఇవ్వాలని,మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జనార్ధన ,రాజు, సూరి, రామప్పలు, చిన్నకృష్ణ ,చంద్రప్ప ,తోపాటు సీఐటీయూ నాయకులు జగన్మోహన్ , రామ్మోహన్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ 3 వేలుకు పెంపు

విశాలాంధ్ర - రొళ్ల : ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి గత పాదయాత్రలో ఇచ్చిన మేరకు పింఛన్ 3వేలుకు పెంచారని ఎంపీపీ కవిత విజయరంగే గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీ నరసింహస్వామి కమ్యూనిటీ భవనంలో పింఛన్ల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వివక్షకు తావు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్మును విడతలవారీగా అవ్వ తాతలకు రూ.3వేలుకు పెంచారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్.నళిని, జడ్పిటిసి సభ్యుడు బి.అనంతరాజు, ఎంపీడీవో కల్లుమడి ఆజాద్, ఈఓఆర్డి కృష్ణప్ప, జే.సి.ఎస్ మండల కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అలుపనపల్లి శ్రీనివాస్, సింగల్ విండో అధ్యక్షుడు మోతిరామ్ నాయక్, సర్పంచ్ రామలక్ష్మమ్మ,ఎంపీటీసీ సౌమ్య నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్, రచన, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్

విశాలాంధ్ర - బత్తలపల్లి : పాదయాత్రలో సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీను నెరవేస్తూ నిలబెట్టుకున్నాడని పోట్లమర్రి సర్పంచ్ అక్కిం దామోదర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని పోట్లమర్రి సచివాలయ ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు పెంచిన రూ. 3వేలు పింఛన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ కూడా అన్ని రకాల పథకాలను అందించడానికి సీఎం జగన్ ప్రభుత్వం ముందుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తప్పెట రామాంజనేయులు, ఉపసర్పంచ్ చెన్నకృష్ణారెడ్డి వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకుడునరేందర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

విశాలాంధ్ర-తనకల్లు : క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు మన అభివృద్ధికి తోడ్పడతాయనే ఉద్దేశంతో మండల పరిధిలోని సింగిరి వాండ్ల పల్లి లో జగనన్న క్రికెట్ టోర్నీని నిర్వహిస్తున్నట్లు ప్రజా హాస్పిటల్ నిర్వాహకుడు చెరుకూరు మధు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల క్రీడా స్ఫూర్తిని నింపాలన ఉద్దేశంతో ఇలాంటి క్రికెట్ టోర్నీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఫైనల్ విజేతలకు విన్నర్స్ కి 20000 రన్నర్స్ కు 10000 బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తవళం సర్పంచ్ శ్రీనివాసులు,దొరసాని ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆదినారాయణ, ఆర్గనైజర్లు లక్ష్మీనారాయణ శ్రీనివాసులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్ ఉచితంగా పంపిణీ

విశాలాంధ్ర - పెనుకొండ : యుటిఎఫ్ శాఖ వారి ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి మోడల్ పేపర్స్ పెనుకొండ మండలంలోని బాలికల ఉన్న త పాఠశాల, సెంట్రల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నత పాఠశాల రాంపురం, ఉన్నత పాఠశాల మావటూరు లలో, సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలోప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా మోడల్ పేపర్స్ ను విద్యార్థు లకు ఉచితంగా పంపిణీ చేశారు.100 రోజుల సాయి సంకల్పం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వీటిని అభ్యసించినట్లయితే మంచి మార్కులు సాధించు టకు వీలుంటుందని ప్రధాన కార్యదర్శి సుధాకర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధనోపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరము

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని వానవోలు గ్రామ సచివాలయం పరిదిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ -2వ విడత నిర్వహించారు, గ్రామస్తులకు బహుళ వైద్య సేవలు ద్వారా వైద్యం అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.శ్రీరాములు, ఉప సర్పంచ్ బుల్లెట్ బాబు, సింగిల్ విండో చైర్మన్ కె.రాజేంద్ర ప్రసాద్ , ఎంపీటీసీ సభ్యులు హరనాథ్ వ వానవోలు నాయకులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పరిగి: పరిగి మండలం కాలువ పల్లి గ్రామంలో శనివారం ఉదయం జరగనున్న వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ పల్లి లో శనివారం ఉదయం ఎంతో ఘనంగా నిర్వహించనున్న వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పెనుగొండ అసెంబ్లీ ఇంచార్జ్ బీకే పార్థసారథి, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ పాల్గొంటున్న కారణంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, వాల్మీకి మహర్షి భక్తులు, వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని గోనేహాల్ గ్రామంలో శుక్రవారం శ్రీధరగట్ట పి.హెచ్.సి వైద్యాధికారులు గీత భార్గవి కుమార్ రాజ , ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, వైరల్ జ్వరాల పై ప్రజలకు అవగాహన ర్యాలీ కల్పించడం జరిగింది. దోమలు పుట్టకూడదు, కుట్ట కూడదు, అన్న నినాదం తో నీరు నిల్వ చేసిన డ్రమ్ములపై సాయంత్రం వేళ మూతలు పెట్టాలని,వారానికి ఒకసారి డ్రై డే పాటించాలని ,దోమతెరలు వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ,నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో మట్టితో కప్పాలని,ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పీ గౌతమి , ఆరోగ్య కార్యకర్తలు వెంకట రమణ, ఈశ్వరమ్మ ఆశ వర్కర్లు సరళ, లావణ్య పాల్గొన్నారు.

జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం

విశాలాంధ్ర - అనంతపురం :జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించామన్నారు. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల మీ పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశమన్నారు. జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్‌తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్ పై మెరిసే ఈ సువర్ణావకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు.పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను DramaJuniorsS7Auditions. Zee5.com లో పోస్ట్ చేయాలనీ, లేదా 9100054301 dramajuniors season7@gmail.com $ 5 కూడా పంపించవచ్చున్నారు. లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణనలోకి తీసుకోబడవని వివారించారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఈరోజు అంగన్వాడి సమస్యలపై 25వ రోజు ముదిగుబ్బ మండలం కేంద్రమైన ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర శిబిరంలో అంగన్వాడీలు కార్యకర్తలు సిఐటియు కార్యకర్తలు సిపిఎం కార్యకర్తలు పాల్గొనడం జరిగింది,ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఆటో పెద్దన్న మాట్లాడుతూ, అంగన్వాడీల సమస్యలు తీర్చేంతవరకు పోరాటాలు ఆపేది లేదని ప్రభుత్వము పోలీసులను అడ్డం పెట్టుకొని,అక్రమ అరెస్టులు చేసి మూడవ తేదీ జిల్లా కేంద్రాలకు పోకుండా ముఖ్యమైన నాయకులను అరెస్టు చేయడం జరిగింది, కానీ జిల్లా కేంద్రాలు అంగన్వాడీలు అధిక సంఖ్యలో వెళ్లి కలెక్టరేట్లు దద్దరిల్లిన జిల్లా కలెక్టరేట్లో ఈ ప్రభుత్వం జనవరి 5వ తేదీ నుంచి అంగనవాడిలను విధుల్లోకి చేరకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరిస్తున్నది, కానీ ఇటువంటి బెదిరింపులకు అంగన్వాడి కార్యకర్తలు గాని సిఐటియు నాయకులు గాని భయపడరు,ఈ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. అంతేకాకుండా అంగన్వాడి డిమాండ్లు తీర్చకపోతే రాబోవుకాలంలో తెలంగాణలో కేసీఆర్కు పట్టిన గతే ఈ జగన్ కు కూడా పడుతుందని ఈ సందర్భంగా తెలియజేయడమైనది, కావున వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని లేని ఎడల అంగన్వాడిల సత్తా వివిధ రూపాలలో చూపిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి డాక్టర్ బాబు,నాగప్ప, రాజా, అంగన్వాడి అధ్యక్షురాలు రజియా, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-కొత్తచెరువు: వధాన్య జన సొసైటీ ఆధ్వర్యంలో గత డిసెంబర్ 17వ తేదీ కొత్త చెరువులో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరిగిందని, ఇందులో ఎంపికైన విద్యార్థులకు జూనియర్ కళాశాల మైదానంలో శనివారం బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆ సొసైటీ అధ్యక్షుడు అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి ఈ ఓ మీనాక్షి ,ఆర్ డి టి డైరెక్టర్ విశాల ఫెర్రర్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయణస్వామి,అసిస్టెంట్ కమిషనర్ లేబర్ ఆఫీసర్ విజయకుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేయను న్నారు. ఈ ప్రతిభా పరీక్షలు రెండు వేలమంది రాయగా ఇందులో 35 మంది అర్హత సాధించారన్నారు.వీరికి బహుమతులు ప్రధాన చేయడం జరుగుతుందన్నారు.

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - అగళి : గ్రామీణ ప్రాంతం లో ఖాతాదారులకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్ ఎం రవీంద్రారెడ్డి తెలిపారు.గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలన్న ఉద్దేశంతో విశాలవంతమైన నూతన భవనంలోని బ్యాంక్ ను మార్చారు.అగళి మాధుడీ రోడ్డు రహదారి లో పోలీస్ స్టేషన్ ముందు భాగంలో నూతన భవనంలోకి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా చీఫ్ మేనేజర్లు సంజీవప్ప రంగప్ప రీజనల్ మేనేజర్ కే రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్అందించే సేవలను వివరించారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ సోమవారం నుండి ఈ కొత్త భవనంలోనే లావాదేవీలు కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అగళి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వినోద్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ లు రేష్మ, మాధవరావు, ఆఫీసర్ దొడ్డి తిరోజ్ కుమార్, క్యాషియర్ నవీన్, రీజనల్ కార్యాలయపు సిబ్బంది సీనియర్ మేనేజర్ మహబూబ్ బాషా ఆఫీసర్లు జయన్న, సింధూర్ రెడ్డి, ఖాతాదారులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మీకు పట్టు చీరలు... మాకు నా సిరికం చీరలా

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలో అంగన్వాడీలు గత 25 రోజుల నుంచి సమ్మె చేస్తున్న కారణంగా శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట విన్నూత నిరసనను తెలియజేశారు. శనివారం మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పెనుకొండకు వస్తున్నందున అంగన్వాడీలు ముందు రోజే తమ యొక్క నిరసనను తెలియజేశారు. నాసిరకం చీరలు పాడైపోయిన సెల్ ఫోన్లు ఇస్తారా మంత్రి ఉషా చరణ్ కి మీకు ఇస్తాం మీకు మాత్రం పట్టుచీరలు మాకు మాత్రం నాసిరకం చీరలు పాడైపోయిన చీరలు ఇస్తారా. ఈ కార్య క్రమంలో రమేష్, లక్ష్మీనారాయణ, బాబా, గంగాధర్, రమణ రాజగోపాల్,మద్దతు ఇచ్చిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు శివరామకృష్ణ, వెంకటేష్, రవి ,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు బావమ్మ, జయమ్మ, సెక్టార్ లీడర్లు మాబునిసా, వరలక్ష్మి, అనిత, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి సమీపంలోని పెద్ద చెరువు వద్ద వున్న పురాతన ఆలయం శ్రీలక్ష్మీ తిరుమల దేవరప్ప దేవాలయం అభివృద్ధికి కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మస్థల అభివృద్ధి సంస్థ అధికారులు చిక్కబళాపురం జిల్లా డైరెక్టర్ ప్రశాంత్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజునాయక్ లు కమిటీ సభ్యులు అంజినప్ప, నాగరాజులకు లక్ష రూపాయల డిడిని పంపిణీ ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు కర్ణాటకలోని ధర్మస్థళం మంజునాథ దేవాలయం ధర్మాధికారి డా.వీరేంద్ర హెగ్డే పంపిన డిడిను శుక్రవారం వారికి అందజేసారు. కమిటీ వారి చొరవతో ఇప్పటికే దేవాలయానికి చందాలు సేకరించి కొంతవరకు అభివృద్ధి పరచడం జరిగింది. దర్మస్థళం వారు మెదటి సారిగా లేపాక్షి లోని దేవాలయానికి నిధులు అందించడం అభినందించ దగిన విషయమని వారు పేర్కొన్నారు. దేవాలయంను మరింత అభివృద్ధి పరచి భక్తులకు ఉపయోగపడేలా చూడాలని ధర్మస్థకం సంస్థ అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రామప్రసాద్. ఆదిమూర్తి, తిరుమలదేవరప్ప వారి వంశస్థులు కిరణ్, పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ సేవలో అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ లోని ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ గ్రామాల నుండి వైద్య పరీక్షల కొరకు వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు వారి సహాయకులకు అనారోగ్యముతో వచ్చిన వారికి,ఆరోగ్య కార్యకర్తలకు నారాయణ సేవలో భాగంగా 120 మందికి అన్నదానం, అరటిపండు, వాటర్ పాకెట్లను, అందజేసినారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్లో పనిచేయుచున్న శ్రీసాయి జ్యోతి ,సునీల్ కుమార్ , వీరి కుమారుడు చిరంజీవి వైభవ్, సాయి జ్యోతి జన్మదిన సందర్భంగా సహకరించినారు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని సత్యసాయి సేవా సమితి తాలూకా అధ్యక్షులు శంకర్ తెలిపారు.

చెక్ డ్యామ్‌ను తలపిస్తున్న రోడ్డు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల పరిధిలోని సలకంచెరువు, కొరివిపల్లి రోడ్డు నీటి కుంటలను తలపిస్తున్నాయి, నీటితో కూడిన ఇసుక టిప్పర్లు తిరుగుతున్న ందువలన గుంతలలో నీరు నిలబడి బాగున్న రోడ్డు గుంతల మయం అవుతోంది,వాహనాలు రాకపోకలకు తీవ్రతరాయం కలుగుతోంది, ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయాల పాలైన సందర్భాలు అనేకంగాఉన్నాయని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలు పడిన ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టాలని, శింగనమలనియోజకవర్గ కేంద్రం నుండి సలకం చెరువు కొరివి పల్లి, ఉల్లికల్లు ,గ్రామాలకు ప్రయాణం చేయాలంటే తల ప్రాణం తోకకు వచ్చినట్లు ఉంటుందని రోడ్డు సక్రమంగా లేక గుంతలు గుంతలు గా తయారైందని, ఇంత అధ్వాన్న స్థితిలో రోడ్డు ఉన్నా కూడా అధికారులు ఎవరూ రోడ్డును పట్టించుకోకపోవడం బాధాకరమని, గుంతల మయమైన రోడ్లు యమ పాశాలుగా తయారవుతున్నాయని, ప్రజల బాధలు పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని, ఇసుక టిప్పర్లు తిరిగి ఉన్న రోడ్డు పాడైపోయిందని, వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

25 వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

సంఘీభావం తెలిపిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీల సమ్మెకు తాలూకా సిపిఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తాలూకా కార్యదర్శి జే.మల్లికార్జున, చెన్నారాయుడు, సుల్తాన్, తలారి మల్లికార్జున మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు 26,వేలు తగ్గకుండా ఇవ్వాలి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలి మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లుగా మార్చాలిని మినీ వర్కర్లకు ప్రమోషన్ల ఇవ్వాలిని ఐసిడిఎస్ కు బడ్జెట్ ప్రీ స్కూల్ బలోపేతం చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్ లో నిబంధనలు రూపొందించి ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భీమా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మధుసూదన్ నాయుడు, రంగారెడ్డి అంగన్వాడి యూనియన్ నాయకులుపాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ మండలంలోని బండూరు గ్రామ సమీపంలో విద్యుతీగలు తగిలి ట్రాక్టర్లో ఉన్న పశుగ్రాసం దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కణేకల్లు మండలం హనకనహాళ్ గ్రామానికి చెందిన వన్నారెడ్డి అనే వ్యక్తి గౌనూరు గ్రామం వద్ద ఓ పశుగ్రాసం కొనుగోలు చేసి ట్రాక్టర్లో ఉరవకొం డకు తరలిస్తుండగా బండూరు గ్రామ సమీపంలోని విద్యుత్లు కిందకు ఉండడంతో తగులుకుని నిప్పురవ్వలు తగిలి పశుగ్రాసం దగ్ధమైంది. అక్కడ ఉన్న స్థానికులు పశుగ్రాసాన్ని కిందకు జరపడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. దీని విలువ రూ. ఐదువేలకుపైగా ఉంటుందని తెలిపారు.

ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాల్సిందే..

విశాలాంధ్ర-పుట్లూరు:అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న సమ్మె 25వ రోజుకు చేరిన రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని మా సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె విరమించుకునేదే లేదన్నారు నిరసనలో భాగంగా అంగనవాడి హెల్పర్స్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సూరి డిమాండ్ చేశారు లేని పక్షంలో అనేక రకమైన కార్యక్రమాలలో నిరసన తెలుపుతామని హెచ్చరించారు. వెంకట చౌదరి, పెద్దయ్య,భాస్కర్ రెడ్డి,కుళ్లాయప్ప,నాగభూషణ,అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆకలితో ఉన్న యాచకులకు అన్నదానం

విశాలాంధ్ర -రాయదుర్గం: రాయదుర్గం పట్టణంలో ఆకలితో ఉన్న యాచకు లకు శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణం లోనే దేవాలయాలు, రైల్వేస్టేషన్లో, రోడ్లపైన ఆకలితో ఉన్న యాచకులకు అన్నం పులిహోర పొట్లాలు అందించారు. అనంతరం శ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ వారంలో ఒక్కరోజైనా ఆకలి బాధతో అలమటిస్తున్న అభాగ్యుల కడుపునింపాలనే ఉద్దేశంతో వారంలో ఒకరోజు ప్రతి శుక్రవారం యాచకులకు అన్నం పొట్లాలు పంపిణీ చేస్తున్నామన్నారు. మాకు సహాయ, సహకారాలు అందించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం పట్టణం చెందిన అనూష, అంజి, పూలకుంట దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ల ఏర్పాటుకు భూమి పూజ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నీటి సరఫరా కోసం త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం శుక్రవారం గొర్రెల పెంపక క్షేత్రం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు త్రాగునీటి పైపులైన్లు వేయి పనులకు ఎమ్మెల్యే శంకర్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ పైప్ లైన్ ఏర్పాటు కోసం ఒక 1కోటి 6 లక్షల 30 వేల రూపాయలు అంచనా మొత్తంగా పనులను ప్రారంభించారు. ఈ పైప్ లైన్ వలన పెనుకొండ నగర పంచాయతీలు త్రాగునీటి సమస్య తీరుతుందని ఎమ్మెల్యే శంకర్ నారాయణ నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్లు , కౌన్సిల్ సభ్యులు , ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

మూతపడిన స్పిన్నింగ్ మిల్ ప్రారంభిస్తామన్నారు....!

వైసీపీ ఎమ్మెల్యే వైవిఆర్ స్పిన్నింగ్ మిల్లును సందర్శించిన పాపాన పోలేదు

నాడు మాట ఇచ్చారుబిబినేడు మరచిపోయారు

టిడిపి సీనియర్ నేత పి.జె.ఆర్

విశాలాంధ్ర-పామిడి: మూతపడిన స్పిన్నింగ్ మిల్ పరిశ్రమను ప్రారంభిస్తామని చెప్పి ఇంతవరకు స్పిన్నింగ్ మిల్లును సందర్శించిన పాపాన పోలేదని వైసీపీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో వేల మందికి ఉపాధి కల్పిస్తున్న స్పిన్నింగ్ మిల్ మూతపడడంతో ప్రస్తుత ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి నియోజకవర్గంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తూ ఎమ్మెల్యే అయిన వెంటనే స్పిన్నింగ్ మిల్ తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చి న ఎమ్మెల్యే, అధికారం చేపట్టి నాలుగునర్రా సంవత్సరాలు అవుతున్న వెంకట్రామిరెడ్డి ఇంతవరకు స్పిన్నింగ్ మిల్లును సందర్శించిన పాపాన పోలేదన్నారు. 2000 ఉన్న పింఛన్ ను నాలుగున్నర సంవత్సరాలుగా వెయ్యి రూపాయలు పెంచి ఆర్భాటాలకి సభలు పెట్టుకుంటున్న ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి స్పిన్నింగ్ మిల్ మీద శ్రద్ధ ఎందుకు పెట్టలేదన్నారు. ఒకపక్క మున్సిపల్ కార్మికులు మరోవైపు అంగన్వాడి వర్కర్ల నిరసనలు స్థానిక ప్రజాప్రతినిధులకు కనపడలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హోదా, సిపిఎస్ రద్దు,పోలవరం రాజధాని, జాబ్ క్యాలెండర్, 45 ఏళ్లకే ఫింఛన్, కుటుంబంలో ఎంతమంది చదివితే వారందరికీ అమ్మ ఒడి,మద్యపాననిషేధం చేస్తామని ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు.ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి వారి నాయకుడు జగన్ రెడ్డి అడుగుజాడల్లోనే నడుస్తూ స్పిన్నింగ్ మిల్ ప్రారంభిస్తాం అని చెప్పిన హామీ మరిచారన్నారు.వైసిపి పాలన ఆర్భాటమే తప్ప అభివృద్ధి ఎక్కడా లేదన్నారు చేసేది గోరంత చెప్పేది కొండంత అని ఎద్దేవా చేశారు.

మోకాళ్ళపై నిలబడి నిరసన

విశాలాంధ్ర - అగళి : గత 25 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలుగా తాము న్యాయమైన సమస్యల కోసం సమ్మె చేస్తుంటే స్పందించకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, వెంటనే మా సమస్యలను పరిష్కరించి అమలు చేసేలా చర్యలు చేపట్టారని అంగన్వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. అనంతరం నిరవధిక సమ్మెలో భాగంగా స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం మోకాళ్లపై నిలబడి నినాదాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు. మా సమ్మెను ఆనగదొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్న భయపడేది లేదని, ప్రాణ త్యాగానికైనా తాము సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎం.కేశవులు నియామకం

విశాలాంధ్ర-కణేకల్లు: కణేకల్లు మండలంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాల గురుస్వామి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సహాయ కార్యదర్శిగా కలేకుర్తి గ్రామానికి చెందిన ఎం. కేశవుల ను నియమిస్తూ నియమాక పత్రం శుక్రవారం కణేకల్లు లో అందజేశారు.స్థానిక శని మహాత్మ దేవాలయం ప్రాంగణంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తగరకుంట మనో హర్ చేతుల మీదుగా కేశవులకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నాయకులు ఎం రంగప్ప, కలేకుర్తి గోవింద ప్ప, ఎం. ఎర్రి స్వామి, ఎం గోవిందు, ఎం రామాంజనే యులు, ఎం నాగేంద్ర, బి.మో హన్, ఎం శాంతి మూర్తి, బి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-పామిడి: అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రావు విగ్రహాలను త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి ఎం.సి. సుంకన్న పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని ఉరవకొండ పట్టణం నందు బాబు జగజీవన్ రావు విగ్రహావిష్కరణ ఈనెల 8,12వ తేదీల్లో గుంతకల్ మండలం కసాపురం గ్రామం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కొంతమంది స్వార్థపరులు రాజ్యాంగంలో ఉన్న అంశాలను అనుసరించకుండా పరిపాలన సాగిస్తున్నారని, అలాకాకుండా రాజ్యాంగంలో ఉన్న అంశాలను అనుకూలంగా పరిపాలించాలని తెలుపుతూ జిల్లాలో ఉన్న దళిత మేధావులు బడుగు బలహీన వర్గాల మేధావులు, ఎస్సీ ఎస్టీ నాయకులు, ఎంఆర్పిఎస్ అనుబంధ నాయకులు, మాదిగ మహిళ నాయకులు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు.

పార్థివదేహానికి నివాళులర్పించిన కాలువ

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని గనీగేర గ్రామానికి చెందిన గనీగేర గోపాల్ రెడ్డి ముఖ్య అనుచరుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడే రాంపురం వంద్రప్ప, నిన్న రాత్రి ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలువ శ్రీనివాసులు శుక్రవారం గ్రామానికి చేరుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు మండల నాయకులు గనీగేర గుమ్మడి గోపాల్ రెడ్డి, గుమ్మడి పురుషోత్తం రెడ్డి, గనీగేర గోపాల్ రెడ్డి ముఖ్య అనుచరుడు హెచ్. వంద్రప్ప, మండల కన్వీనర్ లాలేప్ప, క్లస్టర్ ఇన్చార్జ్ ఆనందరాజులు, కనేకల్ మండలం తెలుగు యువత అధ్యక్షుడు బయినేని బి. నవీన, జక్కలవడికి ఎంబి. హనుమంతప్ప, జక్కలవడికి రఘురెడ్డి, క్రాస్ అబ్దుల్, అందరూ అతనికి నివాళులర్పించి సంతాపం తెలిపారు.